చిలిపిచెడ్‌లో పల్లె దవాఖాన వద్ద నిలిచిన వర్షం నీటిలో కంకర వేసిన అధికారులు

పల్లె దవాఖాన ఎదుట మరమ్మతులు

చిలిపిచెడ్,ఆగస్టు 8: చిలిపిచెడ్ తహసీల్, ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్, పల్లె దవాఖాన, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. అనే కథనం గురువారం నమస్తే తెలంగాణ పత్రికలో వచ్చింది. దీనికి అధికారులు వెంటనే స్పందించి రోడ్డు, పల్లె దవాఖాన వద్ద నిలిచిన నీటిలో కంకర వేయించి, రోగులు వెళ్లేలా రోడ్డును శుభ్రం చేయించారు.

ఘనంగా మాత గట్టమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

పద్మాదేవేందర్‌రెడ్డిని సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8: జిల్లా కేంద్రంలోని కొలిగడ్డలో నిర్మించిన మాత గట్టమ్మ ఆలయంలో విగ్రహాన్ని గురువారం ఘనంగా ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జగపతి కౌన్సిలర్లు ఆంజనేయులు, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, జయరాజ్ ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లచ్చయ్య పద్మారెడ్డిని సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆమె వెంట నాయకులు ప్రభురెడ్డి, లింగారెడ్డి, అంజాగౌడ్, మోచి కిషన్, కిష్టయ్య, మోహన్, నవీన్, దివాకర్, మల్లేశం, గోపాల్, జుబేర్, ఫాజీల్, చాంద్‌పాష ఉన్నారు.

అడుగుకో గుంత.. ప్రయాణానికి చింత

అధ్వానంగా తయారైన చిలిపిచెడ్- హత్నూర ప్రధాన రోడ్డు

చిలిపిచెడ్, ఆగస్టు 8: మండల కేంద్రం నుంచి శీలాంపల్లి, సోమక్కపేట మీదుగా కౌడిపల్లి, నర్సాపూర్ వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. వర్షం పడితే ఈ దారి గుండా ప్రయాణం నరకప్రాయం. చిలిపిచెడ్ మండలానికి వచ్చేందుకు సామ్యా తండా, రహీం గూడ తండా, సోమక్కపేట, రాందాస్‌గూడ, గంగిరెద్దు గూడెం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు

కరాటేలో బంగారు పతకాలు సాధించిన అక్కన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

రామాయంపేట, ఆగస్టు 8: మండలంలోని అక్కన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. దివంగత కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న జ్ఞాపకార్థం హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారని కరాటే మాస్టర్లు నాగరాజు, హరిప్రసాద్ తెలిపారు.

దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మెదక్ బార్ అసోసియేషన్ సభ్యులు

మెదక్ అర్బన్,ఆగస్టు 8: జనగాంలోని న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని ఖండిస్తూ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్‌చంద్రగౌడ్ ఆధ్వర్యంలో గురువారం విధులు బహిష్కరించి కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డిలకు జనగాం పోలీసులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీపతిరావు, న్యాయవాదులు లక్ష్మన్‌కుమార్, రమేశ్, సంతోష్, జీవన్‌రావు, రవి గౌడ్, కిరణ్‌రాజ్, కుమార్ శారద తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీజీవీపీ ఆవిర్భావ దినోత్సవం

మెదక్ అర్బన్, ఆగస్టు 8: తెలంగాణ విద్యార్థి పరిషత్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మెదక్‌లోని జూనియర్ కళాశాల ఆవరణలో తెలంగాణ జిల్లా విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ టీజీవీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చేగుంట, ఆగస్టు 8: చేగుంటకు చెందిన దొడ్డి రవి రోడ్డు ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన కుటుంబీకులను లయన్స్ క్లబ్ సభ్యులు దుబాషీ గోపి, మహేశ్, దొడ్డి ప్రభాకర్, శ్రీనివాస్, రమేశ్ గురువారం పరామర్శించారు. లయన్స్ క్లబ్ తరపున ఆ కుటుంబానికి బియ్యం, రూ.15 వందల నగదు అందజేశారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు బాధ్యత
- విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధుల కేటాయింపు
- నెలకు కనిష్టంగా రూ.3 వేలు.. గరిష్టంగా రూ.20 వేలు
- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8: మౌలిక వసతుల లేమి, పరిసరాల అపరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ లాంటి సమస్యలు ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్నాయి. వీటిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 2న సీఎం రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయులతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పారిశుధ్య బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తూ రూ.79 కోట్ల నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. పారిశుధ్య కార్మికులను సైతం నియమిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈనెల 5న జీవో 21ను విడుదల చేశారు. అమ్మ ఆదర్శ కమిటీలకు సర్వీసు వర్కర్లు, స్కావెంజర్లను నియమించుకునే బాధ్యతను అప్పగించారు.

జిల్లాలో 897 పాఠశాలలు

మెదక్ జిల్లాలో 897 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో సుమారు 82 వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ బడుల్లో అటెండర్ల కొరత ఉంది. తాత్కాలిక సర్వీసు వర్కర్లు, స్కావెంజర్లను కోవిడ్‌కు ముందు తొలిగించారు. అప్పటి నుంచి పాఠశాలల్లో మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ బాధ్యతలను మున్సిపల్, గ్రామ పంచాయతీలకు అప్పజెప్పింది. స్థానిక సంస్థల్లో పారిశుధ్య సిబ్బంది కొరత కారణంగా పలు పాఠశాలల్లో ఈ సేవలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు అధ్వానంగా మారాయి.

బడుల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధుల వివరాలు

విద్యార్థుల సంఖ్య	నెల వారీగా నిధుల కేటాయింపు
1 నుంచి 30 మందికి	రూ.3 వేలు
31 నుంచి 100మందికి	రూ.6 వేలు
101 నుంచి 250 మందికి	రూ.8 వేలు
251 నుంచి 500 మందికి	రూ. 12 వేలు
501 మంది 750 మందికి	రూ. 15 వేలు
751 నుంచి ఆపైన	రూ. 20 వేలు

అమ్మ ఆదర్శ కమిటీలకు బాధ్యత

పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు అప్పగించింది. కమిటీలు విద్యార్థుల సంఖ్య ఆధారంగా తాత్కాలిక పద్ధతిలో సర్వీసు వర్కర్లు, స్కావెంజర్లను నియమించుకోవాలి. కమిటీల బ్యాంకు ఖాతాలకు ప్రతి నెలా ప్రభుత్వం నిధులు విడుదల చేయనున్నది. పాఠశాలకు అవసరమయ్యే వస్తు సామగ్రిని గ్రాంట్ నుంచి వాడుకోవాలి. ప్రభుత్వ నిర్ణయంతో పాఠశాలల్లో ఇక నుంచి శుభ్రమైన వాతావరణం నెలకొననున్నది.

పక్కాగా స్వచ్ఛదనం-పచ్చదనం అమలు చేయాలి

చిన్నశంకరంపేట: పారిశుధ్య పనులను నిర్వహిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని ఓ కాలానీ పర్యటిస్తున్న జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ

నర్సాపూర్: కాగజ్‌మద్దూర్ పాఠశాలలో మొక్కకు నీరు పోస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు

- సీడీఎమ్ఏ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- వార్డుల్లో దోమల మందు పిచికారీ
- కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ మున్సిపాలిటీ/ నర్సాపూర్/ రామాయంపేట/ నిజాంపేట/ మెదక్‌రూరల్/ తూప్రాన్/చిన్నశంకరంపేట, ఆగస్టు 8: పక్కాగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేయాలని సీడీఎమ్ఏ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం ఐదు రోజులే కాదని ఇది నిరంతర కార్యక్రమమని, ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ పిలుపునిచ్చారు. గురువారం కార్యక్రమంలో భాగంగా చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి గ్రామాన్ని సందర్శించారు. సీజనల్ వ్యాధులపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రామాయంపేట: డీ.ధర్మారం పీహెచ్‌సీలో మొక్కలు నాటుతున్న జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య

తూప్రాన్: అల్లాపూర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

నిజాంపేట: మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో మొక్క నాటుతున్న డీఎల్పీవో సురేశ్‌కుమార్

కార్మికుల హామీలు అమలుచేయాలి

శివ్వంపేట: మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

పెద్దశంకరంపేటలో కార్మికులు

శివ్వంపేట, ఆగస్టు 8: పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుచేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర వ్యాప్త ఒక రోజు సమ్మెలో భాగంగా శివ్వంపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జిల్లాలోని 469 పంచాయతీల్లో సుమారుగా 1500కు పైగా కార్మికులు పని చేస్తున్నారన్నారు. 20 నుంచి 25 ఏండ్లుగా పని చేస్తున్నారని, వీరిని పర్మినెంట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శివశంకర్, అధ్యక్షులు వెంకటేశ్, భిక్షపతి, వసంత, బాబు, పద్మ, స్వామి, కృష్ణ, అశోక్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, ఆగస్టు 8: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు పెద్దశంకరంపేటలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు. సమ్మెలో కార్మికులు రాములు, వివేక్, భూమయ్య, మానయ్య, లచ్చమ్మ, సాయమ్మ, సుశీల పాల్గొన్నారు.

ట్రాన్స్‌ప్లాంటింగ్ వరిసాగుతో కూలీలు ఆదా

శివ్వంపేట, ఆగస్టు 8: ఆధునిక పద్ధతి ట్రాన్స్‌ప్లాంటింగ్‌తో వరి సాగు చేస్తే కూలీలు ఆదా అవుతాయని నర్సాపూర్ ఏఈడీఏ సంధ్యారాణి అన్నారు. గురువారం మండలంలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో ఓ పొలంలో ట్రాన్స్‌ప్లాంటింగ్‌లో వరి సాగు చేస్తుండగా ఏవో లావణ్యతో కలసి పరిశీలించారు. ఈ పద్ధతితో వరి సాగు చేస్తే ఎకరాకు రూ.8 నుంచి 10 వేలు, సమయం కూడా ఆదా అవుతాయన్నారు. వారి వెంట రైతులు మురళీమనోహర్‌రెడ్డి, ఏఈవో మాజీద్‌అలీ తదితరులు ఉన్నారు.

పెద్దగొట్టిముక్లలో వరి ట్రాన్స్‌ప్లాంటింగ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

రాష్ట్ర క్రీడా పాఠశాలకు సహస్ర ఎంపిక

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8: జిల్లా నుంచి మెదక్‌లోని చైతన్య భారతి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న సహస్ర రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైంది. సహస్రను కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్, ప్రిన్సిపాల్ శ్రావణ్, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి తదితరులు అభినందించారు.

11న నర్సాపూర్‌లో శాకాహార ర్యాలీ

నర్సాపూర్, ఆగస్టు 8: నర్సాపూర్‌లో పిరమిడ్ ఆధ్యాత్మిక సొసైటీస్ మూమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 11న శాకాహార ర్యాలీ నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు బొమ్మిడా లక్ష్మీసత్యనారాయణ తెలిపారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని, శివాలయ సమీపంలో పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రారంభించనున్నట్లు తెలిపారు. గద్దర్ భూపతి రాజు, పిరమిడ్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిపేట సాయిలు హాజరవుతారన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రామాయంపేట, ఆగస్టు 8: అనారోగ్యంతో మృతిచెందిన వెంకటాపురం నర్సవ్వ (60) కుటుంబానికి బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి గురువారం ఆమె అంత్యక్రియల కోసం రూ.5 వేలు అందజేశారు.

బంగారం కోసం వృద్ధురాలి హత్య

అంజమ్మ(ఫైల్)

అల్లాదుర్గం, ఆగస్టు 8: బంగారం కోసం వృద్ధురాలిని హత్య చేసిన ఘటన టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాదులూర్ శివారులో బుధవారం రాత్రి జరిగింది. ఏఎస్సై దయానంద్ కథనం ప్రకారం.. ఓబలి అంజమ్మ(75) కాదులూర్ గ్రామ శివారులోని దత్తాత్రేయ ఆశ్రమం నడుపుతూ జీవిస్తున్నది. ఈమెకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుర్లు. భర్త, ఇద్దరు కుమారులు కొన్నేండ్ల క్రితం మృతిచెందారు. కాదులూర్ గ్రామానికి చెందిన రాములు వరుసకు అల్లుడు. అతను సాలోజిపల్లి వద్ద సోలార్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. అతడే ఈమెకు నిత్యం ఆహారం అందిస్తుంటాడు. బుధవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయం లో అంజమ్మకు పలకరించి వెళ్దామని ఆశ్రమం వద్దకు వెళ్లి పిలిచాడు. ఎంతకూ పలకకపోవడంతో లోపలికి వెళ్లి చూసే సరికి విగతజీవిగా పడి ఉంది. లోపల ఓ మూలన కాదులూర్ గ్రామానికి చెందిన శివకుమార్ కూర్చున్నాడు. ఇక్కడ ఏం చేస్తున్నావని అడిగగా కర్రతో దాడి చేయడానికి ప్రయత్నించాడు. రాములు తప్పించుకుని అక్కడి నుంచి పారిపోయాడు. అత్తమ్మ మెడలోని బంగారు గుండ్లను దొంగలించి, ఆమెను చంపి పారిపోయాడని పోలీసులకు తెలిపాడు. ఘటనా స్థలానికి చేరుకున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దీక్ష విరమించిన రైతులు

నర్సాపూర్, ఆగస్టు 8: 28 రోజులుగా భూములు కోల్పోతున్న నిరాహార దీక్ష చేస్తున్న రైతులు గురువారం విరమించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కొండపోచమ్మ, ఆర్ఆర్ఆర్, కాళేశ్వరం కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపీపీ జ్యోతిసురేశ్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్, మండల అధ్యక్షుడు మల్లేశం పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

నిజాంపేట, ఆగస్టు 8: నగరం పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై క్విజ్ పోటీలను కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్ గురువారం నిర్వహించారు. క్విజ్ పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంపీడీవో రాజిరెడ్డి బహుమతులు అందజేశారు. ఏపీవో శ్రీనివాస్,పాఠశాల హెచ్.ఎం ఉమరాణి, టీచర్లు వెంకటేశ్, కల్పన ఉన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎంపీడీవో

హరిజన కాలనీలో రేషన్ దుకాణం ప్రారంభం

రామాయంపేట, ఆగస్టు 8: పట్టణంలోని హరిజన వాడలో రేషన్ దుకాణాన్ని తహసీల్దార్ రజినీకుమారి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి సుప్రభా తరావు, అల్లాడి వెంకటి, విప్లవ్, చిలుక గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రామాయంపేట, ఆగస్టు 8: రాష్ట్రంలో ఉన్న పద్మశాలీలకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకుడు వల్లకటి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం రామాయంపేటకు విచ్చేసిన ఆయనకు పద్మశాలీలు ఘనంగా సన్మానించారు. సంఘం రాష్ట్ర ఎన్నికల్లో తనను సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని కోరారు. ఆయనతో నాయకుడు మ్యాకల జయరాములు, మండల అధ్యక్షుడు మద్దెల రమేశ్, బల్ల యాదగిరి, బల్ల సుధాకర్, గజం యాదగిరి, మోహన్, రాజమౌళి, స్టీల్ రాజు, బాలనర్సయ్య తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న రాజ్‌కుమార్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత నైపుణ్య శిక్షణ

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు నైపుణ్య విజ్ఞాన కేంద్రం, మ్యాజిక్ బజ్ ఆధ్వర్యంలో టీసీఎస్, విప్రో, కాగ్నిజెంట్, జెంపాక్ట్ వంటి అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీ ఉతీర్ణులు అర్హులు. ఈనెల 10వ తేదీలోగా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని, వివరాలకు 7893822745, 9490065269 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

12న పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8: మెదక్‌లోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 12న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భవాని గురువారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈనెల 11వ తేదీ వరకు కళాశాలలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8: మెదక్‌లో విద్యుత్తు స్తంభాలు, తీగలు తదితర పనులు చేపడుతున్నందున దాయర, సంజీవయ్య కాలనీల్లో శుక్రవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ జావేద్ ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

ప్యాడీక్లీనర్‌ను పట్టించుకోరా?

చిలిపిచెడ్, ఆగస్టు 8: వానకు తడిసి ఎండకు ఎండుతున్న ఈ యంత్రం ఎవరి బాధ్యత? గ్రామాల్లో ధాన్యం కొనుగోలు పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా ఈ ప్యాడీ క్లీనర్‌ను పట్టించుకునే వారు కరువైయ్యారు. ధాన్యంలో మట్టి, తాలు తీసే ఈ యంత్రం చండూరులో వృథాగా పడి ఉంది.

బీసీల సత్యాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8: బీసీల సత్యగ్రహ దీక్ష పోస్టర్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీసీ సంఘం నాయకుడు బొద్దుల కృష్ణ, నాయకులు గడ్డమీది కృష్ణాగౌడ్, గోపాల్, ప్రవీణ్‌గౌడ్, మోహన్‌గౌడ్ గురువారం ఆవిష్కరించారు.

14న రెవెన్యూ బకాయి కింద ఆస్తి వేలం

కొల్చారం, ఆగస్టు 8: రెవెన్యూ బకాయి కింద ఆస్తి బహిరంగ వేలంలో విక్రయించనున్నట్లు తహసీల్దార్ గఫర్‌మియా బుధవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని వరిగుంతం శివారులోని సీతారామాంజనేయ రైస్‌మిల్ యజమాని పైడి శ్రీధర్ గుప్తా రెవెన్యూ బకాయి కింద రూ.57.17 కోట్లు బాకీ ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయనకు చెందిన రైస్ మిల్, వ్యవసాయేతర భూములను ఈ నెల 14న బహిరంగ వేలంలో విక్రయించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అంచనా ప్రకారం ఆస్తుల విలువ రూ.10 కోట్ల 24 లక్షల 20 వేల 046గా ఉందన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.10 లక్షలు జిల్లా మేనేజర్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మెదక్ పేరిట డీడీ, ఆర్‌టీజీఎస్ ద్వారా జమ చేయాలన్నారు. వివరాలకు తహసీల్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

తూప్రాన్, ఆగస్టు 8: ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, జీహెచ్ఎం పోస్టులను జోనల్‌గా మార్చాలని తపస్ జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదును నిర్వహించారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా బాలాగౌడ్

రామాయంపేట, ఆగస్టు 8: రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా బాలాగౌడ్‌కు నియామక పత్రాన్ని ప్రిన్సిపాల్ హిమజ్యోతి గురువారం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WATER PROOFING
★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273.
NT-326124
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.